4వ పాఠం అక్టోబరు 17-23

# నూతన నిబంధన ప్రవక్తలు

## సబ్బాతు మధ్యాహ్నము అక్టోబరు 17

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మత్తయి 16:13-16; ఎఫెసి 2:20; ప్రకటన 22:6; లూకా 2:36-38; అపొ.కా. 21:9, ఎఫెసి 6:10-18.**

**కంఠతవచనం : "కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మయొక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవిగాని ప్రభువు ఒక్కడే. నానా విధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే" (1కొరింథి 12:4-6)..**

ఒక తండ్రి కారునడుపుతుంటే ప్రక్కన కూర్చున్న కుమారుడు ప్రక్కన వెళ్ళుచున్న కార్లను ఫొటో తీస్తూ, వాళ్ళ నాన్న నడుపుచున్న కారు ఇంకా ఎందరికి ఉన్నదనే విషయాన్ని తెలుసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. తన తండ్రి ఒక్కసారిగా ఆశ్చర్యముగా కేక వేసి "కుమారుడా! ఇప్పుడు వెళ్ళిన కారు, మేము మొదటిగా నడిపిన కారు వంటిదని చెప్పెను. వారు ఇంటికి చేరిన తరువాత తండ్రి కారును తయారు చేసిన కంపెనీ వారు ముద్రించి ఇచ్చే కారు వివరాల పుస్తకమును తెరచి జాగ్రత్తగా ప్రతి విషయాన్ని చదివి కుమారునికి ఒక్కొక్క కారును గురించి వివరిస్తూ దానిలో ఉన్న ప్రత్యేకతలను గూర్చి చెబుతూ ఆ కార్లలో ఏయే చోట మార్పులు చేసారో చక్కగా వివరించాడు. అయితే కార్లు ఇంజన్లు విషయానికి వస్తే రెండు కార్లు నమూనాలో ఎటువంటి తేడా కనిపించలేదు. అబేధమైనవిగా ఉన్నవి కార్లలో ఎన్నో మార్పులు వచ్చాయి కాని ఇంజనులో మార్పులు రాలేదు.

దేవుడు ప్రవక్తల ద్వారా పాతనిబందనలోను మరియు నూతన నిబంధనలోను మాట్లాడెను. వారి వర్తమానములలో వరుస క్రమమును పాటిస్తూ పరిశుద్ధాత్మ వాటికి మూలము లేక ఇంజను గనుక దైవావేశమును బట్టి ఐకమత్యము కలిగియున్నవి. యదార్ధమైన ప్రవక్తలకు పరిశుద్ధాత్మ ఎల్లపుడు ప్రవచించు కృపావరము ద్వారా అధికారమును ఇచ్చును (హెబ్రీ 1:1–3లో స్పష్టముగా తెలియపర్చినట్లు ప్రవక్తల వర్తమానములు క్రీస్తును కేంద్ర బిందువులో ఉంచును.

ఈ వారం మనము నూతన నిబంధనలో ప్రవచించు కృపావరమును గూర్చి పరిశీలించబోవుచున్నాము. ఎవరు ప్రవక్తలుగా విధులు నిర్వహించారు, ప్రవక్తలు ఏమి చేసారు, ఏవిధముగా ప్రవక్తలను అపొస్తలులుగా పోల్చబడినారు, అబద్ధ ప్రవక్తల వలన ఎదురయ్యే ప్రమాదాలను గూర్చి అధ్యయనము చేయబోవుచున్నాము.

– అక్టోబరు 24, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం అక్టోబరు 18

## ప్రవక్తగా యేసు

మోషే భవిష్యత్తును గురించి వివరిస్తూ "నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీ కొరకు పుట్టించును. ఆయన మాట నీవు వినవలెను" (ద్వితియో 18:15). ఆ ప్రవక్త ఎవరు? లేఖనములే ఆ విషయమును స్పష్టముగా తెలియజేయుచున్నవి. అది యేసు వైపు చూపిస్తుంది. మోషే యదార్ధముగానే పితరులకు చెప్పెను "మోషే యిట్లనెను – ప్రభువైన దేవుడు నావంటి యొక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను" (అపొ.కా. 3:22; యోహాను 6:14 కూడా చూడుడి).

..............................................................................................

**యేసుకున్న ప్రవచించే బాధ్యత ఏమిటి? యేసు జీవించిన కాలములో ఈ ప్రశ్నకు ఏవిధముగా జవాబు ఇయ్యబడెను? (మత్తయి 16:13-16; మార్కు 8:27-29; లూకా 9:18-20).**

క్రీస్తుగా యేసు మెస్సీయా. ఈయన వైపే పాత నిబంధన ప్రవక్తలందరు పైకెత్తి చూపారు. నూతన నిబంధనలో మెస్సియాను గూర్చిన ప్రవచనాలన్నియు యేసునందు నెరవేరినట్లు గుర్తించబడెను. లూకా 24:13-35లో మెస్సియాకు సంబంధించిన ప్రవచనములన్నియు ఆయన వైపే చూపించినట్లు ఆయనకు ఆయనే మెస్సియ్యాగా చూపించుకొనెను.

వాస్తవానికి యోహాను 1:1-5లో అక్కడ వాక్యానికి ఇవ్వబడిన వివరణమును బట్టి ఏ మానవునికి చెందదు. వాక్యము అనగా సృష్టికర్తగా గుర్తింపబడెను. "కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1:3) అనగా సృష్టింపబడిన దంతయు ఆయనే సృష్టించెను, అనగా విశ్వమంతా ఆయనే సృజించెను. ఇపుడు ఆ విశ్వము 93 బిలియన్ల వెలుగు సంవత్సరములంత విశాలమైనది.

ప్రతి విషయములోను ఆది 1 ప్రకారము "దేవుడు పలుకగా "తానే మాటలలో మనము యేసు మాట్లాడుటను చూస్తున్నాము. వెలుగు కమ్మని ఆయన పలుకగా (ఆది 1:3) ఆయన "మనుష్యులకు వెలుగైయున్నాడు" (యోహాను 1:4) రక్షణ ప్రణాళిక ప్రకారము (యోహాను 1:4,5) ఆయన భూమి మీదున్న చీకటిని పారద్రోలుచున్నాడు.

దేవుని యొక్క ప్రవచన వాక్యములు నమ్మదగినవి మరియు స్థిరపరచబడినవి. వాటిని మనము లక్ష్యపెట్టినపుడు అవి చీకటిలో ప్రకాశించు వెలుగైయున్నవి "మరియు ఇంతకంటె స్థిరమైన ప్రవచన వాక్యము మనకున్నది. తెల్లవారి వేకువ చుక్క మీ హృదయములలో ఉదయించు వరకు ఆ వాక్యము చీకటి గల చోటున వెలుగిచ్చు దీపమైనట్లున్నది. దానియందు మీరు లక్ష్యముంచిన యెడల మీకు మేలు" (2పేతురు 1:19) యేసు మన ఉదయ నక్షత్రము. శాశ్వత రాజ్యముతో యేసు దిగివచ్చు వరకు ప్రవచనము పాప లోకములోనికి

వర్తమానములను తీసుకొని వస్తుంటుంది. అప్పటివరకు ఆయన జీవితము ద్వారా మరణ పునరుత్థానము ద్వారా క్రీస్తు మనకు శాశ్వత జీవమును అనుగ్రహించుటకు ప్రయత్నిస్తూ ఉంటాడు.

**యేసు సృష్టికర్త (యోహాను 1:1-3) ఆయన మన పాపాల నిమిత్తము సిలువ మీద మరణించెను. ఈ ఆశ్చర్యకరమైన సత్యము మన యెడల దేవునికున్న ప్రేమను గూర్చి ఏమి బోధిస్తుంది?**

**సోమవారం** **అక్టోబరు 19**

## అపొస్తలులు మరియు ప్రవక్తలు

ప్రవక్తలు మరియు అపొస్తలుల కార్యములను గురించి నూతన నిబంధన గ్రంథము పేర్కొనుచున్నది. అపొస్తలులు అనగా వర్తమానికులు అని గ్రీకు పదమైన అపొస్టలోన్ వివరిస్తుంది. సువార్తలన్నింటిలో 'అపోస్టల్' అనే మాట 12 మంది శిష్యులకు మాత్రమే వర్తించేది. మిగిలిన నూతన నిబంధన ఈ భావమును బలపర్చుటయే గాక క్రీస్తు యొక్క మొదటి 12 మంది శిష్యులు కాని వారు కొందరు ఇతరులను కూడా అపొస్తలులలో చేర్చి పిలవడం జరిగింది.

పౌలు తనను తాను అపొస్తలుడనని 12 సార్లు తన పత్రికలలో వ్రాస్తున్నాడు. రోమా 1:1,2లో తాను అపొస్తలుని పరిచర్య చేయుటకు పిలువబడినట్లు సంబంధమును ఏర్పరచుకొని పాతనిబంధన ప్రవక్తలు బోధించిన వర్తమానములతో తన బోధల యొక్క అంశమును జత చేసెను. అన్యజనులకు అపొస్తలుడుగా పౌలు తనను తాను పరిచయము చేసుకొనెను (రోమా 11:13) ఆయన దేవుని చిత్తప్రకారము నియమింపబడెను (1కొరింథి 1:1).

యాజకులు ఒక కుటుంబములోనుండి తండ్రి తరువాత కుమారులు యాజకులుగా నియమింపబడినట్లుగా కాకుండ దేవుడు తన చిత్తప్రకారము ప్రవక్తలను మరియు అపొస్తలులను నియమించెను. పౌలు అపొస్తలత్వంపై వివాదము ఏర్పడినపుడు ఆయన తన పిలుపును సమర్థించుకొనెను (1కొరింథి 9:1,2) క్రైస్తవ సంఘమునకు పునాదియైన క్రీస్తు యొక్క పరిచర్యపై అతని అపొస్తలత్వము నిర్మింపబడినదని పౌలు కనుగొనెను. (ఎఫెసి 2:20) దేవుడు వెల్లడి పరిచిన దానిని పొందుకొనిన వారుగా అపొస్తలులు కూడా ప్రవక్తలకు కలిగిన ఆత్మావేశమును వీరు కూడా పొందుకొనియున్నారు (ఎఫెసి 3:1-5).

2పేతురు 3:1,2లో పేతురు మాట్లాడుతూ, తన కన్నా ముందు వచ్చిన ప్రవక్తల మాటలు ఎంత ప్రాముఖ్యమైనవో, అదే రీతిగా నేటి అపొస్తలులు కూడా అదే అధికారముతో మాట్లాడుచున్నారు. ఇక్కడ సూచనలుగా ఇవ్వబడిన వాక్యాల ప్రకారము పాత, క్రొత్త నిబంధన కాలములకు దేవుని వర్తమానాలు వర్తిస్తాయి. ప్రవక్తలు పాతనిబంధన కాలమునకు చెందిన దేవుని వర్తమానికులుగా గుర్తింపు పొందితే, అపొస్తలులు నూతన నిబంధన కాలమునకు దేవుని వర్తమానికులుగా గుర్తింపు పొందిరి. వీరు గాక మరికొందరు ప్రవచించారు. ప్రవచన

కృపా వరమును పొందుకొని యున్నారు. అయితే వారు అపొస్తలుల జాబితాలోనికి రారు. ప్రవచన కృపావరము కేవలము నూతన నిబంధన కాలము నాటి అపొస్తలులకు మాత్రమే పరిమితము కాలేదు. ప్రవక్తలందరు అపొస్తలులు కారు (అపొ.కా. 15:32).

**ఎఫెసి 2:20; ఎఫెసి 3:5 చదువుడి. అపొస్తలులు మరియు ప్రవక్తలు ఏవిధముగా క్రీస్తు విషయములోను, సంఘ విషయములోను విధులను నిర్వహిస్తారు?**

మనము అనేక విషయాలు చదువుట ద్వారా నూతన నిబంధనలో అపొస్తలులు ఏమి వ్రాసారో తెలుసు. వారి రచనలన్నింటిలో క్రీస్తు ఇంచుమించు కేంద్ర బిందువుగానే వ్రాసారు. ఏదో ఒక విధముగా ఆయన జీవితము గూర్చి, మరణపునరుత్థానములను గూర్చి, ఆయన నిర్వహిస్తున్న ప్రధాన యాజక పరిచర్యలను గూర్చి ఇవన్నీ కేంద్రబిందువుగా ఉన్నందుకు జరుగుచున్న కార్యములని అర్ధమగుచున్నది.

**యేసును గూర్చి, ఆయన క్రియల గూర్చి, అపొస్తలులు, ప్రవక్తల మాటలు కనుగొనుటకు మనకు కేవలం బైబిలు మాత్రమే ఆధారంగా ఉన్నది. అందుచే యేసు జీవితము, మరణ పునరుత్థానముల గూర్చి కేవలం బైబిలు మాత్రమే అంతిమ అధికారం కలదని ఎందుకు అనుకొనాలి?**

## మంగళవారం — అక్టోబరు 20

## నూతన నిబంధన ప్రవక్తల విధులు

**1కొరింథి 14:3; ఎఫెసి 4:11-13 మరియు ప్రకటన 22:6 నూతన నిబంధన ప్రవక్తల విధులను గూర్చి మనకేమి చెప్పుచున్నవి.**

పైన పేర్కొనబడిన వాక్యములు ఎంత సహాయకారిగా ఉన్నప్పటికి నూతన నిబంధన ప్రవక్తలు చేసిన దానినంతటిని సమగ్రమైన రీతిలో మనకు తెలియపర్చలేదు. అయినప్పటికి ఉన్న సమాచారమును బట్టి పాతనిబంధనలో ప్రవక్తలు వారి విధులను నిర్వహించినట్లు నూతన నిబంధన ప్రవక్తలు కూడా నిర్వహించినట్లు ప్రతిబింబిస్తున్నది. ప్రవచించు కృపావరమునకు కొనసాగింపుగా జరిగినది.

1కొరింథీ 12:10లో ఇతర ఆత్మవరములతో ప్రవచన వరము కూడా చేర్చబడినది. క్రీస్తు దేహముతో అనే రూపకాలంకారములో (1కొరింథి 12:27,28) అపొస్తలుల తరువాత ప్రవక్తలను ప్రస్తావించడం జరిగింది. వారు కూడా దేవుని యొద్ద నుండి వర్తమానములు పొందితిరి. 1కొరింథి 14:3 ప్రకారము క్షేమాభివృద్ధియు, హెచ్చరికయు ఆదరణయు కలుగునట్లు ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడుచున్నాడు.

ఇటువంటి ఆత్మీయ వరముల పట్టిక 1కొరింథి 12లో చూపినట్లు ఎఫెసి 4:11-13లో పేర్కొనబడెను. అపొస్తలులు కొందరు సువార్తికులు గాను కొందరిని కాపరులుగాను, కొందరు ఉపదేశకులుగాను నియమించెనని చెబుతూ ప్రవక్తలను కూడా ఆ సేవకులలో పేర్కొనిరి (ఎఫెసి 4:11) "మనమందరము విశ్వాస విషయములోను దేవుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు అనగా క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు

సమానమైన సంపూర్ణత కల వారమగువరకు ఆయన ఈలాగు నియమించెను" (ఎఫెసి 4:12,13). ఇక్కడ క్రీస్తే వారి వర్తమానమునకు కేంద్ర బిందువై యున్నాడు.

అపొస్తలులు కార్యములు పుస్తకము యూదాయు మరియు సీలయు అనే ప్రవక్తలను గూర్చి మాట్లాడెను. (వీరిలో ఏ ఒక్కరు బైబిలులోని ఏ పుస్తకమును వ్రాయలేదు" వారివురు ప్రవక్తలైయుండి పెక్కుమాటలతో సహోదరులనాదరించి సిద్ధపరచిరి (అపొ.కా. 15:32) అవును కొన్ని సందర్భాలలో ప్రవక్తలు హెచ్చరికలతో కూడిన వర్తమానాలను ఇవ్వవలసి వచ్చెను. అదే సమయములో కొన్ని పరిస్థితులలో ఎంతో ప్రోత్సాహమును, ముఖ్యముగా కష్ట సమయాలలో వాగ్దానాలతో కూడిన మాటలను మాట్లాడేవారు.

ప్రవచించే పరిచర్యలో ప్రోత్సహించుకొనుటకు అవకాశము ఇవ్వబడెను. (1కొరింథి 14:31) విపత్తుల కాలములో హింసలకు గురికాబడినప్పుడు ప్రవచన కృపావరము ఒక నిరీక్షణ కలుగజేసి ప్రోత్సాహమునకు మూలముగా ఉండెను.

"ప్రవక్తల ఆత్మలకు దేవుడగు ప్రభువు యొక్క మాటలు, నమ్మకములును, సత్యములునైయున్నవి" (ప్రకటన 22:6). దేవుని సేవకుల నుండి వచ్చే ఏ విషయమైనను, దేవుని కొరకు వారు మాట్లాడినప్పుడు అవి నమ్మకములును సత్యములునైయున్నవి. మనము ఈ లోకములో నమ్మతగినది బహు స్వల్పమైనందున ప్రభువుని గూర్చి ప్రవక్తలేమి చెపుతున్నారో ముఖ్యముగా ఆయన మాటలను నమ్ముదుము.

**బుధవారం** **అక్టోబరు 21**

## స్త్రీ ప్రవక్తలు మరియు యవనస్తులైన సహాయక సువార్తికుల బృందము

**లూకా 2:36-38 మరియు అపొ.కా. 21:9 చదువుడి. ప్రవచించే స్త్రీలను గురించి ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి?**

.................................................................................................

పాతనిబంధన కాలములో ఆయనకు వర్తమానికులుగా పనిచేయుటకు దేవుడు స్త్రీలను పురుషులను పిలిచెను. నూతన నిబంధన కాలములో ప్రవచించే స్త్రీలను గురించి స్పష్టముగా చెప్పబడెను. నూతన నిబంధనలో అన్న అను ప్రవక్త్రిని దేవుడు మొదటగా పిలిచెను. ఆమె తన సమయమంతయు దేవుని పరిచర్యలో గడుపుతూ "ఉపవాస ప్రార్థనలలో రేయింబవళ్ళు దేవాలయము విడువక సేవ చేయుచుండెను" (లూకా 2:37,38).

ఫిలిప్పు అనే సోదరుడికి "నలుగురు కన్యకలైన కుమార్తెలు ప్రవచించుచు ఉండెడివారు" (అపొ.కా. 21:9) ఇసుబియస్ అనే నూతన నిబంధన చరిత్రకారుడు వారిని గురించి వివరిస్తూ అక్కడే వారు జీవిస్తూ చివరికి అక్కడే మరణించిన తరువాత భూస్థాపితము చేయబడిరి అని వ్రాసెను. ఏవిధముగానైనను మనము చూచే స్త్రీలలో ముఖ్యముగా యవనస్త్రీలకు ప్రవచించు కృపావరము అనుగ్రహింపబడెను. వారు ఏమి ప్రవచించిరో అంతా మనకు తెలియకపోయినా, ఎంతకాలము ప్రవచించారో తెలియకపోయినను వారు ప్రవచించిన వర్తమానాలను బైబిలు సిద్ధాంతాలుగా బైబిలులో వ్రాయబడలేదు. అనగా వారు ఇతర ప్రవక్తికులుగానే సిద్ధాంతపరమైన

విషయాలు వారి ప్రవచనాలను ఎంచుకొనలేదు. ఆ విధముగా యదార్థమైన ప్రవక్తల మాటలు, వర్తమానాలు మొదలైనవి బైబిలు గ్రంథాలలో వ్రాయబడలేదు.

స్త్రీ ప్రవక్తలకు బదులుగా, యవన పాదిర్లు అపొస్తలులతో సన్నిహితముగా కలిసి పనిచేశారు. దేవుని సేవ కొరకు యవనస్తులైన నాయకులను అపొస్తలులు మార్గదర్శకులుగా తర్ఫీదు నిచ్చేవారు. ఉదాహరణకు పౌలు తిమోతిని విశ్వాసములో ఒక యదార్థమైన కుమారుడుగా ఎంచుకొనెను. 1తిమోతి 1:2; 1తిమోతి 4:12 కూడా చూడుడి. పౌలు తిమోతిని ఒక పాదిరిగా తర్ఫీదు చేయుటకు కొన్ని ప్రాథమిక పాఠములను నేర్పెను. దేవుడతనిని పిలిచిన విషయము గూర్చి ఈ విధముగా చెప్పెను. "నా కుమారుడవైన తిమోతీ, నీవు విశ్వాసమును, మంచి మనస్సాక్షియు కలిగినవాడవై నిన్ను గూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనముల చొప్పున ఈ మంచి పోరాటము పోరాడవలెనని వాటిని బట్టి యీ ఆజ్ఞను నీకు అప్పగించుచున్నాను" (1తిమోతి 1:18).

పౌలు తీతును గురించి ఈ విధముగా చెప్పెను. "మన అందరి విశ్వాస విషయములో నా నిజమైన కుమారుడు తీతుకు శుభమని చెప్పి వ్రాయునది, ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని దేవుడు అనాది కాలమందే వాగ్దానము చేసెను గాని యిప్పుడు మన రక్షకుడైన దేవుని ఆజ్ఞ ప్రకారము నాకు అప్పగింపబడిన సువార్త ప్రకటన వలన తన వాక్యమును యుక్తకాలమందు బయలుపరచెను" (తీతు 1:4) "వీటిని గూర్చి బోధించుచు హెచ్చరించుచు సంపూర్ణాధికారముతో దుర్బోధను ఖండించుచు నుండుము. నిన్నెవనిని తృణీకరింపనీయకుము" అని పౌలు ముగించెను. మనందరికి దేవుని సేవలో ఒక్కొక్క పాత్ర ఉన్నది. నీ పాత్ర ఏమిటి? ఆ విధి నిర్వహణలో నీవింకా ఎంత ఎక్కువ చేయగలవు? (తీతు 2:15).

## గురువారం అక్టోబరు 22

## నూతన నిబంధనలో అబద్ధ ప్రవక్తలు

**మత్తయి 24:23,24 చదువుడి. ఇక్కడ యేసు మనకు ఏ విషయమై హెచ్చరించుచున్నాడు, అంత తీవ్రముగా ఈ హెచ్చరికను గూర్చి ఎందుకు తీసుకోవాలి?**

..............................................................................................

యేసు తానే ఈ విషయములో ఇంతకన్నా స్పష్టముగా చెప్పలేదు. అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చే సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహత్కార్యములను కనబరచెదరు" (మత్తయి 24:24).

యేసు హెచ్చరించుచున్న మోసములు అన్వేషించేలా ఉన్నవి. అవసరమైతే "గొప్ప సూచక క్రియలు మరియు మహత్కార్యములు" అందులో భాగముగా ఉంటాయి. లోకాతీతమైన సంఘటనలు కొన్ని వాటంతటవే పనిచేయుచున్నాయి. అనుకొనుటకు సాధ్యముకాదు. అయితే తదేక దృష్టితో చూస్తే అవి దేవుని కార్యముగా కనిపిస్తాయి. మనకు లోకాతీతమైన శత్రువులున్నారు. పౌలు ఈ విధముగా హెచ్చరించాడు. "ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు. గాని ప్రధానులతోను, అధికారులతోను ప్రస్తుత అంధకార సంబంధులగు

లోకనాధులతోను, ఆకాశ మండల మందున్న దురాత్మల సమూహముతోను పోరాడుచున్నాము" (ఎఫెసి 6:12). ఈ దుష్టశక్తులు అబద్ద ప్రవక్తల ద్వారా పనిచేయును.

వాస్తవానికి అబద్ధ ప్రవక్తలనబడే వారు క్రొత్తవారేమికాదు. క్రొత్త నిబంధన పాతనిబంధన కాలములో ఉన్న అబద్ధ ప్రవక్తలను గూర్చి మాట్లాడుచున్నది (లూకా 6:26). నూతన నిబంధనలో అబద్ధ ప్రవక్తలు ఈవిధముగా పోల్చబడిరి. "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొఱ్ఱె చర్మములు వేసుకొని మీ యొద్దకు వత్తురు" కాని లోపల వారు క్రూరమైన తోడేళ్ళు. (మత్తయి 7:15) మనము వారి ఫలముల చొప్పున తెలుసుకొనగలమని "మనము హెచ్చరింపబడితిమి" (మత్తయి 7:16).

అబద్ధ ప్రవక్తల యొక్క ప్రధాన లక్ష్యమేమంటే "మోసము చేయుట" (మత్తయి 7:17–20) యేసు ఈవిధముగా ప్రకటించెను. "అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు" (మత్తయి 24:11) అవసరమైతే ఎన్నిక చేసిన వారిని సహితము (మత్తయి 24:24; మార్కు 13:22; 1యోహాను 4:1 కూడా చూడుడి).

**ఎఫెసి 6:10–18 చదువుడి. ఎటువంటి మోసము నుండైనను మనము ఏవిధముగా కాపాడుకొనగలము?**

విశ్వాసము ద్వారా జీవించుట "మీరు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి" నీతియను మైమరువు తొడుగుకొనుము. సత్యములో బాగుగా సాధనము చేసినవారై పరిశు ద్ధాత్మకు మీరు సమర్పించుకొని ఆయన ద్వారా యేసు యొక్క వాక్యములో బలముగా యుండుడి. ఆధ్యాత్మికముగాను మరియు వేదాంతపరముగాను మనలను తప్పుడు మార్గములోనికి నడిపించే శక్తుల నుండి మనము వీటిని చేయుట ద్వారా తప్పించుకొనగలము.

**మన ఈ లోకమును తుడిచి పెట్టి వేయుచున్న మోసముల నుండి తప్పించుకొనుటకు దేవుడిచ్చు ఏ సర్వాంగ కవచమును ధరించుకొనవలెను?**

## శుక్రవారం అక్టోబరు 23

## అదనపు అధ్యయనము

**యేసును మరియు ఆయన వాక్యమును కేంద్రముగా చేసుకొనవలెను.**

మనము ముందుగానే నేర్చుకున్నట్లు కొన్ని ప్రత్యేక సమయములో దేవుడు ప్రవక్తలను పిలిచి వారికి ముఖ్యమైన పనులను అప్పగించేవాడు. దేవుని గూర్చిన జ్ఞానమునకు ప్రజలను తీసుకొని రావడము, ఆయనతో విశ్వాస సహితమైన బాంధవ్యము కలిగియుండే విధముగా వారిని చేయుటయే ప్రవక్తల ముఖ్య కర్తవ్యము. ఇది ఎలెన్ వైట్‌కు ఆ అంశమునకు నడిపింపబడుటకున్న అవగాహన. ఆమె సేవకు రెండు ప్రాథమిక కర్తవ్యములున్నవి. ప్రజలను యేసునొద్దకు నడిపించుట, వారికి ఆయన వాక్యమైన బైబిలులోని విషయాలను ఎత్తి చూపించుట.

యేసు కొరకు ఎలెన్ జి వైట్ జీవితాంతము ఆవేశపూరితమైన ఉద్రేకము

కలిగియుండెడిది. ఇతరులతో దేవుని యొక్క ప్రేమను పంచుకోవాలనే ప్రగాఢమైన కోరిక గలిగియుండెడిది. ఆమె యొక్క ప్రముఖ 'యుగయుగాల సంఘర్షణ' అనే 5 పుస్తకాల వరుస "దేవుడు ప్రేమైయున్నాడు" అనే అంశముతోనే ఆరంభించి అదే అంశముతో ముగించెను. బహుశః ఎక్కువ ప్రజాదరణ పొందిన ఆమె పుస్తకములలో ఒకటైన "క్రీస్తు యొద్దకు మెట్లు" అనే పుస్తకములో ఈ విధముగా వ్రాసెను "మనము కృపలో ఎదుగుట, మన సంతోషము, మన ఉపయోగము –అన్నీ కూడా క్రీస్తుతో మన కలయికపై ఆధారపడి యున్నది. ఆయనతో అనుదినము, గంట గంటకు జరిపే మన సంభాషణము ద్వారా ఆయనలో స్తిరపడినపుడు కృపలో ఎదుగుదుము. "ఆయన మన విశ్వాసమునకు కర్తయే కాకుండా దానిని కొనసాగించువాడునైయున్నాడు" క్రీస్తు యొద్దకు మెట్లు పుట 69.

1890లో 'యుగయుగాల ఆకాంక్ష' అనే పుస్తకము వ్రాయుచుండగా ఆమె తన దినచర్య పుస్తకములో ఈవిధముగా వ్రాసెను. "క్రీస్తు యొక్క జీవితమును గూర్చి వ్రాసేటప్పుడు నా చేతులతో కష్టపడి చేస్తున్నట్లు భావము కలిగింది. నేను ఊపిరి పీల్చుకుంటున్నానా లేదా నేను మరచిపోయాను. ఈ లోకములో క్రీస్తు పడిన శ్రమలను ఆలోచించినపుడు, నా మీదకు వచ్చిన తీవ్రమైన భావమును తట్టుకొనలేకపోతిని" చేవ్రాత 70,1897. ఎలెన్ జి వైట్ యేసును గూర్చి మాట్లాడుటను ఎంతో ప్రేమ చూపేది.

ఎలెన్ సేవలో బైబిలు చూపుట రెండవ స్థానము పొందినది. ఆమె యొక్క రచనలను బైబిలుతో పోల్చినపుడు "చిన్నదైన వెలుగు ప్రజలను" అధికమైన వెలుగునకు నడిపించేది అని ఒప్పుకొనెను - ఎన్నిక చేయబడిన వర్తమానములు, పుస్తకము పుట 29) ఆమె ఎల్లపుడు పరిశుద్ధ లేఖనముల యొద్దకు వెళ్ళుడి అక్కడ దేవుడు తన ప్రేమ స్వభావమును, రక్షణ ప్రణాళికను బయలుపరచెను. ఆమె సేవలో తొలి దశలోనే చెప్పినట్లు ప్రియ చదువరీ, నీ యొక్క విశ్వాసమునకు దాని ఆచరణకు నియమముగా దేవుని వాక్యమును నేను నీకు సిఫార్సు చేస్తున్నాను"– ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము 3, పుట 30.

"కొన్ని సంవత్సరములు గతించిపోయిన తరువాత ఆమె ఈవిధముగా వ్రాసెను. నీవు నీ బైబిలును పఠించాలని ప్రభువు నిన్ను కోరుచున్నాడు. ఆయన వాక్యము స్థానములో అదనపు వెలుగును ఆయన ఇవ్వలేదు. ఆయన వాక్యమును భుజించి జీర్ణించుకొనినచో ఆత్మకు అది ప్రాణము, రక్తము వంటిది. అపుడు అంధకారములో వెలుగు ప్రకాశించునట్లు మంచి క్రియలు కనిపించును " –పత్రిక 130,1901.

ఎలెన్ వైట్ ఈ విధముగా నమ్మినది. కాంతిని అధికము చేయు యేసు వస్త్రపు చెంగును పొందుకొనిన వారు ఏమి బోధించెనో దానిని బోధించాలి. మానవ బోధలను ఆపి వేయుడి. ఎలన్ వైట్ యేసును క్రీస్తు, లేఖనాలను తన కేంద్రస్థానములో ఉంచుకొంది. వచ్చే శుక్రవారము దైవావేశము గూర్చి ఆమె అభిప్రాయాల గూర్చి అన్వేషించబోవుచున్నాము.

❋✶❋